RNI No : TELTEL/2022/85167
పద్మక్రాంతి
(వాస్తవాలు వెలుగులోకి) తెలుగు దినపత్రిక

# మున్సిపాలిటీ అభివృద్ధిని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతాం

**- క్యాతనపల్లి మున్సిపల్ చైర్మన్ గొడిశెల సంధ్యారాణి, వైస్ చైర్మన్ మిట్టపల్లి సరిత బాధ్యతలు స్వీకరణ**






**మంచిర్యాల జిల్లా/ రామకృష్ణాపూర్ ఏప్రిల్ 06 (పద్మక్రాంతి):**

రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా క్యాతనపల్లి మున్సిపాలిటీని 2వ సారి బిఆర్ఎస్ పార్టీ చైర్మన్ పీఠం కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా సోమవారం మున్సిపల్ చైర్మన్ గొడిశెల సంధ్యారాణి, వైస్ చైర్మన్ గా మిట్టపల్లి సరిత శనివారం ఎన్నికల రిటర్నింగ్ అధికారి సమక్షంలో పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ సంధ్యారాణి మాట్లాడుతూ,తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన పార్టీ నాయకత్వానికి, ముఖ్యంగా మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ కు కృతజ్ఞతలు తెలిపారు.మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తానని, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తానని ఆమె పేర్కొన్నారు. మున్సిపాలిటీలో అన్ని రకాల మౌలిక సదుపాయాలకు అధిక ప్రాధాన్యత ఇస్తామని, ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉ ంటామని హామీ ఇచ్చారు. బీఆర్ఎస్– సీపీఐ కూటమితో మున్సిపాలిటీని దక్కించుకోవడం చాలా ఆనందంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఏ. మారుతి ప్రసాద్, చెన్నూరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి రాజా రమేష్, పట్టణ అధ్యక్షులు సుదర్శన్ గౌడ్, సీనియర్ నాయకులు రామిడి కుమార్, కౌన్సిలర్లు, పార్టీ శ్రేణులు, అధిక సంఖ్యలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

## మున్సిపాలిటీ కార్మికులకు జిహెచ్ఎంసి వేతనాల ప్రకారం జీతాలు

- **రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ చంద్రకళ**

**పద్మక్రాంతి ఏప్రిల్ 06, (రాజేంద్రనగర్ ప్రతినిధి):**



ఇప్పటివరకు పాత మున్సిపాలిటీ వేతనాల ప్రకారం వేతనాలు పొందుతున్న పారిశుధ్య కార్మికులకు ఇకనుంచి జిహెచ్ఎంసి వేతనాల ప్రకారం జీతాలు చెల్లించినట్లు జిహెచ్ఎంసీ శంషాబాద్ జోనల్ కమిషనర్ చంద్రకళ ఒక ప్రకటనలో సోమవారం తెలిపారు. సోమవారం జరిగిన జీహెచ్ఎంసీ స్టాండింగ్ కౌన్సిల్ సమావేశంలో గతంలో మున్సిపాలిటీ పరిధిలో పనిచేస్తూ ప్రస్తుతం జీహెచ్ఎంసీ పరిధిలో కొనసాగుతున్న పారిశుద్ధ్య కార్మికుల వేతనాల పెంపు అంశానికి ఆమోదం లభించిందని ఆమె పెర్కొన్నారు.ఈ నిర్ణయం ద్వారా ఇప్పటివరకు పాత మున్సిపాలిటీ వేతనాల ప్రకారం వేతనాలు పొందుతున్న పారిశుద్ధ్య కార్మికులకు ఇకముందు జీహెచ్ఎంసీ వేతనాల ప్రకారం జీతాలు చెల్లించబడతాయని జోనల్ కమిషనర్ తెలియజేశారు.ఈ వేతన పెంపు నిర్ణయం పారిశుద్ధ్య కార్మికుల సంక్షేమానికి, వారి కుటుంబాల ఆర్థిక భద్రతకు ఎంతో మేలు జరుగుతుందన్నారు.నగర పరిశుభ్రత, ప్రజా ఆరోగ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్న పారిశుద్ధ్య కార్మికుల సేవలను గౌరవిస్తూ ప్రభుత్వం మరియు జీహెచ్ఎంసీ ఈ నిర్ణయం తీసుకోవడం హర్షణీయమని తెలిపారు.శంషాబాద్ జోన్ పరిధిలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులందరికీ ఈ సందర్భంగా అభినందనలు తెలియజేస్తూ, వారి సేవలు ఇదే విధంగా ప్రజలకు అందించాలని కోరారు.జీహెచ్ఎంసీ పారిశుద్ధ్య విభాగం బలోపేతానికి, కార్మికుల సంక్షేమానికి సంస్థ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని చంద్రకళ తెలిపారు.

## నేడు సిపిఐ ఇంటింటి కార్యక్రమానికి సిపిఐ జాతీయ కంట్రోల్ కమిషన్ చైర్మన్ డాక్టర్ కె నారాయణ



**పద్మక్రాంతి ఏప్రిల్ 06, (రాజేంద్రనగర్ ప్రతినిధి):**

నేడు శంషాబాద్ లో జరుగనున్న ఇంటింటి సిపిఐ కార్యక్రమానికి సిపిఐ జాతీయ కంట్రోల్ కమిషన్ చైర్మన్ డాక్టర్ కె నారాయణ మరియు జాతీయ సమితి సభ్యులు రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య లు హాజరవుతున్నట్లు సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు పానుగంటి పర్వతాలు జిల్లా కార్యవర్గ సభ్యుడు ఆర్ యాదగిరి శంషాబాద్ మండల కార్యదర్శి నర్రగిరి తెలిపారు.సోమవారం శంషాబాద్ మండల కేంద్రంలోని ఓ హోటల్ కాన్ఫరెన్స్ హాల్లో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.ఈ సందర్భంగా పర్వతాలు మాట్లాడుతూ సిపిఐ జాతీయ నాయకులు నారాయణ అనేక ఉద్యమాలు పోరాటాలు నిర్వహించిన గొప్ప విప్లవకారుడు అని తెలిపారు.ఆయన ఇంటింటి సిపిఐ కార్యక్రమంలో ఎండను లెక్కచేయకుండా మండుటెండల్లో పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపులో ఆయన పాల్గొనడం క్రింది శ్రేణి నాయకత్వానికి ఆదర్శం అవుతారని ఆయన తెలిపారు. ఈఇంటింటికి సిపిఐ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు.

### భగత్ సింగ్ నగర్ కాలనీలో

## యదేచ్ఛగా కాపరు వైర్ల దహనం

- వాతావరణ కాలుష్యంతో రోగాల బారిన పడుతున్న ప్రజలు
- అధికారులు చర్యలు తీసుకోవాలని వేడుకుంటున్న ప్రజలు





**మేడిపల్లి, ఏప్రిల్ 06 (పద్మక్రాంతి):**

మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ సర్కిల్ పరిధిలోని మేడిపల్లి భగత్ సింగ్ నగర్ కాలనీలో కొందరు వ్యక్తులు కాపర్ కోసం యదేచ్ఛగా వైర్లని తగలబెడుతున్నారు దీంతో ఆ మంటల నుండి దుర్వాసనతో కూడిన విపరీతమైన పొగ రావడంతో చుట్టుపక్కల కాలనీల తీవ్ర కాలుష్యానికి గురవుతు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. వీరి బాధ్యత రాహిత్యం వల్ల పిల్లలు వృద్ధులు, మహిళలు అనేక శ్వాసకోశ వ్యాధులతో అవస్థలు పడుతున్నారని సంబంధిత అధికారులు తక్షణమే వీరిపై చర్యలు తీసుకుని వాతావరణ కాలుష్యాన్ని అరికట్టాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## తిరుపతి వెంకన్నను దర్శించుకున్న హరినాథ్ రెడ్డి

**బోడుప్పల్, ఏప్రిల్ 06 (పద్మక్రాంతి):**



మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బోడుప్పల్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పి హరినాద్ రెడ్డి తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని తెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అన్ని రంగాలలో ఆదర్శవంతంగా అభివృద్ధి చెందాలని భగవంతుని వేడుకున్నట్లు ఆయన తెలిపారు.

# ఫీజు బకాయిలపై హైకోర్టు తీర్పు సరైంది కాదు!

- **రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పు పునః సమీక్షించాలి**
- **ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని ఎత్తివేసే కుట్ర చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

**- ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్**

**మేడిపల్లి, ఏప్రిల్ 06 (పద్మక్రాంతి):**



మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని ఉప్పల్ డిపో ఏఐఎస్ఎఫ్ కార్యాలయంలో ఏఐఎస్ఎఫ్ మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా పుట్ట లక్ష్మణ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేద విద్యార్థులను విద్యకు దూరం చేసేందుకు కుట్ర చేస్తున్నదని, ఫీజు బకాయిలపై హైకోర్టు తీర్పు సరైంది కాదని, ఫీజు బకాయిలపై ఇచ్చిన తీర్పులో విద్యార్థుల నుండి ఫీజు బకాయిలు వసూళ్లు చేసుకోమని చెప్పడం అన్యాయమని, ప్రభుత్వం హామీ ఇచ్చిన తర్వాత తిరిగి విద్యార్థులకు చెల్లించాలని తీర్పు ఇవ్వడం సరైంది కాదని, అది పేద విద్యార్థుల చదువులకు గొడ్డలి పెట్టు లాంటిదని, తక్షణమే తీర్పును పున:సమీక్ష చేయాలని కోరారు. ప్రైవేట్ కళాశాలలో ప్రభుత్వం ప్రకటించిన ఫీజు పథకం అమలు చేస్తామని అంగీకారాన్ని తెలిపి విద్యార్థులను చేర్చుకున్నారన్నారని, అలాంటిది ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలకు బకాయిలు చెల్లించకుండా నిర్లక్ష్యం చేస్తున్న ప్రభుత్వానికి మొట్టికాయలు వేయాలని, కానీ ప్రభుత్వానికి అనుకూలంగా తీర్పిచ్చి విద్యార్థుల నుండి ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు ఫీజు బకాయిలు వసూళ్లు చేసుకోమని చెప్పడం దుర్మార్గమన్నారు. పేద, మధ్యతరగతి వర్గాల విద్యార్థులు ఇప్పుడే ఉ న్నత విద్యలోకి వస్తున్నారని, ప్రధానంగా ఫీజు రీయింబర్స్మెంట్పై ఆధారపడి చదువుతున్న విద్యార్థులు రాష్ట్ర వ్యాప్తంగా సుమారుగా 15 లక్షల పైచిలుకు ఉన్నారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రైవేట్ విద్యా సంస్థల యాజమాన్యాలు ఫీజు బకాయిలు రావడం లేదని పేద విద్యార్థులకు సర్టిఫికెట్స్ ఇవ్వకుండా వేధింపులు గురి చేస్తున్నారన్నారు. పేద వర్గాల విద్యార్థులను విద్యకు దూరం చేసే కుట్రలో భాగంగానే రేవంత్ సర్కార్ పని చేస్తుందన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్స్ విడుదల చేయకపోతే ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలని ఉధృతం చేస్తామని పుట్ట లక్ష్మణ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా అధ్యక్షుడు చిన్నబాబు, కార్యదర్శి ఎండీ అన్వర్, ఉపాధ్యక్షులు హరీష్, అరవింద్ ,శ్రీహరి, భరత్, వంశీ, శ్రీశైలం, బద్రి, సాయి గోపి నాథ్, వెంకట్, రాము, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# అనుమతి లేకుండా గృహ నిర్మాణాలు నిర్మించొద్దు.





- **తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం 2018 ప్రకారం చర్యలు తీసుకుంటాం.**
- **మహేశ్వరం గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్, కార్యదర్శి సుజాత.**

**మహేశ్వరం, ఏప్రిల్ 6 (పద్మక్రాంతి ప్రతినిధి):**

గ్రామ పంచాయతీ అనుమతులు లేకుండా అనువ-ంతులకు విరుద్ధంగా గృహ నిర్మాణాలు నిర్మిస్తే వాటిని వెంటనే తొలగించబడతాయని మహేశ్వరం గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్, పంచాయతీ కార్యదర్శి ఎస్.సుజాత హెచ్చరించారు. సోమవారం మహేశ్వరం మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ పరిధిలో అనుమతి లేని, సెట్ బ్యాక్ జరుపని ఇంటి బునాదులను బుల్డోజర్ తో తొలగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గ్రామ పంచాయతీ ద్వారా అనుమతులు పొందకుండా నూతనంగా గృహ నిర్మాణం చేపడుతున్న గృహ నిర్మాణ యజమానులకు పంచాయతీ కార్యాలయం నుంచి అనుమతులు పొందిన తర్వాతనే నిర్మాణాలు చేపట్టాలని సూచించారు. గ్రామ పంచాయతీ తరుపున నోటీసులు అందజేస్తామని అన్నారు.

ఒకవేళ అనుమతులు లేకుండా నోటీసుల జారీలో సెట్ బ్యాక్ వదిలి నిర్మాణం చేయాలని సూచనలు చేసి, మార్కింగ్ చేసిన తదుపరి కూడా సెట్ బ్యాక్ చేయకుండా గ్రామ పంచాయతీ ద్వారా అనుమతులు పొందకుండానే నూతన గృహ నిర్మాణాలు చేపడుతున్న వారి యొక్క గృహ నిర్మాణాలను గ్రామ పంచాయతీ పాలక వర్గ సభ్యులు, పంచాయతీ కార్యదర్శి కలిసి అట్టి అక్రమ గృహ నిర్మాణాలను కూల్చుతామని పేర్కొన్నారు.

పంచాయతీ మహేశ్వరం పరిధిలో ఎవరైన నూతన గృహ నిర్మాణాలు చేపట్టేవారు తప్పకుండ గ్రామ పంచాయతీ అనుమతి పొంది, గ్రామ పంచాయతీ కార్యాలయము ద్వారా సూచించిన కొలతల ప్రకారం రోడ్డు నుంచి సెట్ బ్యాక్ వదిలి నిర్మాణం చేపట్టాలని గ్రామ ప్రజలకు సూచనలు జారీ చేశారు.

ఈ సూచనలు పాటించని గృహ యజమానులపై తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం 2018 ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జొరల రమేశ్, వార్డు సభ్యులు టి. బేబీ, పోల్కం సునీత, ఆవులకాడి కిష్టమ్మ, స్వర్ణగంటి సంజీవ, మహమ్మద్ ఆజం, కాడమోని స్వాతి, కాకి పరమేష్, దిద్దెల శ్రీశైలం, ఆకుల వీరిబాబు, సున్నం స్వప్న, జటావత్ రుకేష్, రెవెళ్ళ చంద్రమౌళి, భవన కార్మిక సంఘం మండల అధ్యక్షుడు జోరల శ్రీశైలం, మహేశ్వరం గ్రామ భవన కార్మిక సంఘం అధ్యక్షులు పెయ్యల రవి, ఉపాధ్యక్షులు ఖానపురం రాజు, సలేకుల పర్వతాలు, భవన కార్మిక సంఘం కార్యదర్శి స్వర్ణగంటి కన్నయ్య , ఖానపురం చెన్నయ్య, కటికల శంకర్, ఆశనగారి నరసింహ, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# తుర్కపల్లి అబార్షన్ల ఘటనపై విచారణ జరిపిస్తాం

- **నిబంధనల ఉల్లంఘన పై కఠిన చర్యలు తీసుకుంటాం**
- **జిల్లా వైద్యాధికారి డాక్టర్ ఎం.మనోహర్**

**యాదాద్రి భువనగిరి, ఏప్రిల్ 6 (పద్మక్రాంతి) :**

జిల్లా పరిధిలోని తుర్కపల్లి (ఎం) మండలంలోని కొన్ని ప్రైవేట్ ఆసుపత్రుల నిర్వాహకులు అబార్షన్లు చేస్తున్నారనే వార్తలు వస్తున్నాయని విచారణ చేసి కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఎం.మనోహర్ హెచ్చరించారు.యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం లోని కొన్ని ప్రయివేటు ఆసుపత్రులు అక్రమ అబార్షన్లకు అడ్డాగా మారాయని వచ్చిన ఆరోపణలపై సోమవారం ఆయన మాట్లాడారు. తుర్కపల్లి లోని ప్రయివేటు ఆసుపత్రుల్లో డిప్యూటీ డీఎంహెచ్ వోలు డాక్టర్ సుమన్ కళ్యాణ్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ యశోదలు తనిఖీలు నిర్వహించి నివేదికలు అందజేశారని తెలిపారు.

వారు ఇచ్చిన ప్రాథమిక నివేదిక ప్రకారం కొన్ని ఆసుపత్రులలో సాధారణ డెలివరీలు, ట్యుబెక్టమీ కేసుల ఆపరేషన్లు జరిగినట్లు గుర్తించినా.. అబార్షన్లు జరిగినట్లు స్పష్టమైన ఆధారాలు లభించలేదని తెలిపారు. ప్రతి ఆసుపత్రిలో సీసీ కెమెరాలు బిగించి ఉండాలనే నిబంధనలు ఉన్నా కొన్ని ఆసుపత్రుల్లో పని చేయడం లేదని చెప్పడంపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయన్నారు.సీసీ కెమెరాలు లేకుండా ఆసుపత్రులు నిర్వహిస్తున్న యా-జమాన్యాలను మరోసారి విచారణ చేసి నిబంధనలు ఉల్లంఘనకు పాల్పడినట్లు తేలితే చర్యలు తీసుకుంటామన్నారు. అదేవిధంగా కొన్ని ఆసుపత్రుల్లో రిజిస్ట్రేషన్ చేసుకున్న వైద్యులు చికిత్స అందజేయడం లేదనే ఫిర్యాదులు ఉ న్నాయని వారిపై క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ ఆక్ట్ ప్రకారం చర్యలు తప్పవన్నారు. విచారణ నివేదికను కలెక్టర్ అందజేసి నిబంధనలు ఉ ల్లంఘించిన ఆసుపత్రులపై అనుమతి లేకుండా ప్రాక్టీస్ చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.



